వార్త సాక్ష్యం
శనివారం 11 జూలై 2026

## ఆత్మకూరు పట్టణాన్ని క్రీడా అభివృద్ధిగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**-స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా**



ఆత్మకూరు జులై 10 వార్త సాక్ష్యం

ఈనెల 11, 12, వ తేదీల లో నెల్లూరు పట్టణంలోని ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం లో యూత్ ఠ స్పోర్ట్స్ ప్రమోషన్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఛాంపియన్షిప్ 2026 కబడ్డీ క్రీడలో పాల్గొనడానికి ఆత్మకూరు స్టేడియం నుంచి క్రీడాకారులు వెళ్తున్నట్లు ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తెలిపారు. ఈ సందర్భంగా శు క్రవారం పట్టణంలోని కెవికె స్టేడియం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి సహకారంతో 8 రకాల క్రీడల్లో శిక్షణ ఇస్తున్నామని తెలిపారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో పాల్గొనడం వల్ల మానసికంగానూ శారీరకం గాను ఉల్లాసంగా ఉంటారని తెలిపారు.చదువుతో పాటు క్రీడల్లో ప్రతిభ చూపితే రాష్ట్రస్థాయి లో వెలువడే ప్రతి ఉద్యోగ నియామకాల్లో 3 శాతం రిజర్వేషన్ కోటలో ఉద్యోగాలు పొందుతారని ప్రతిఒక్కరు క్రీడల్లో ప్రతిభ చూపి పుట్టిన ఊరికి మంచి గుర్తింపు తేవాలని పిలుపునిచ్చారు. నెల్లూరు లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనడానికి వెళ్తున్న క్రీడాకారులకు తప్పకుండా కబడ్డీ క్రీడలో మంచి ప్రతిభ చూపి జాతీయ స్థాయి లో సెలెక్ట్ అవ్వాలని తెలిపారు. రాష్ట్రస్థాయి లో గెలుపొందుతే గోవా లో జరిగే జాతీయస్థాయి అసోసియేషన్ మీట్ లో పాల్గొనవచ్చని తెలిపారు. ఆత్మకూరు స్టేడియం నుంచి కబడ్డీ టీమ్ కి కోచ్ గా సతీష్ అనే శిక్షకుడిని పంపిస్తున్నా మన్నారు. త్వరలో ఎమ్మెల్యే.బుడ్డా రాజశేఖర్ రెడ్డి అనుమతి తీసుకొని రానున్న రోజుల్లో ఆత్మకూరు పట్టణంలోనీ ఎన్టీఆర్ కేవీకే స్టేడియం లో జాతీయస్థాయి సౌత్ జోన్ ఆల్ స్పోర్ట్స్ నిర్వహిస్తామని తెలిపారు. క్రీడాకారుల ప్రతిభను వెలికి తీయడమే ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ ఆసిఫ్,అబ్దుల్ జబ్బార్,రేణుకా ప్రసాద్,ఖో ఖో శిక్షకులు మహబూబ్, సయ్యద్,సాదిక్, తదితరులు పాల్గొన్నారు.

## చలో బీసీ-చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-బనగానపల్లె జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఈ. వెంకటరమణ గౌడు**



బనగానపల్లె జూలై 10 వార్త సాక్ష్యం

ఈ నెల 27, 28 వ తేదిలలో ఢిల్లీలో జరుగుతున్న హాలో బీసీ చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు ఈ వెంకటరమణ గౌడ్ పిలుపునిచ్చారు శుక్రవారం బనగానపల్లె పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయంలో హాలో బీసీ చలో ఢిల్లీ కరపత్రాలను బీసీ సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో వెంకట రమణ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 27 28వ తేదీలలో ఢిల్లీలో బీసీ హక్కుల సాధన కోసం మహాధర్నా చేస్తున్నట్లు తెలిపారు బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య రాష్ట్ర అధ్యక్షులు వై నాగేశ్వరరావు యాదవుల ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగే మహా ధర్నాకు బనగానపల్లె నియోజకవర్గం లోని బీసీ సోదరులు అధిక సంఖ్యలో తరలి రావాలని కోరారు .బీసీ లకు చట్ట సభలలో జనాభా దామషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలని, విద్యా ఉద్యోగాలలో రిజర్వేషన్స్ వర్తింపచెయ్యాలని, కులగణన చేసి రాజకీయ రిజర్వేషన్ ఇవ్వాలనే 15 డిమాండ్లతో మహాధర్న నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో , నియోజకవర్గం లో వున్న బీసీ సోదరులు హాజరై ఈ మహాధర్నా ను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం జాతీయ కార్యదర్శి శిల్పి సుబ్బరాయుడు, అఖిలభారత యాదవ మహాసభ బనగానపల్లె నియోజకవర్గం అధ్యక్షులు జి. మద్దయ్య యాదవ్ ,దూదేకుల సంఘం మండల అధ్యక్షులు టైలర్ దస్తగిరి, వడ్డెర సంఘం మండల కన్వీనర్ వెంకటసుబ్బయ్య, బీసీ సంఘం నాయకులు కైప ప్రతాప్, యనకండ్ల సుబ్బరాయుడు, టంగుటూరు వెంకటసుబ్బయ్య, నాగరాజు, టైలర్ మౌలాలి, మధు శేఖర్, పరమేష్ ,గిడ్డయ్య, రంగనాయకులు, నరసయ్య గౌడ్, రిటైర్డ్ టీచర్ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డుపై బైటాయించి నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు





**-స్థంభించిన ట్రాఫిక్.**

**-అంగన్వాడీ కార్యకర్తపై చెయ్యి చేసుకున్న లేడి కానిస్టేబుల్**

**-కదం తొక్కిన అంగన్వాడీలు..**

**-కనీస వేతనం 26 వేలకు పెంచకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం..**

**-కూటమి ప్రభుత్వానికి అంగన్వాడీల హెచ్చరిక**

నంద్యాల జులై 10 వార్త సాక్ష్యం

అంగన్వాడీ కార్యకర్తలు ఆయలు తమ హక్కుల సాధనకు కదం తొక్కారు.50 ఏళ్లుగా అంగన్వాడీ వ్యవస్థలో పని చేస్తున్న అంగన్వాడీ లకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం దుర్మార్గమని, ప్రభుత్వాలకు అంగన్వాడీల పట్ల చిత్త శుద్ధి లేదని నాయకులు మండిపడ్డారు. జులై 10 అంగన్వాడీ ల కోర్కెల దినం ను పురస్కరించుకొని నంద్యాల జిల్లా కేంద్రంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయలు పెద్దఎత్తున నిరసన తెలిపారు.పని భారం పెంచే నవ చేతన యాప్ ను రద్దు చేయాలని, పెన్షన్, పి ఎఫ్, ఈ ఎస్ ఐ అమలు చేయాలని, ప్రభుత్వ పథకాలను అంగన్వాడీ లకు వర్తింప జేయాలనీ, హెల్పర్ల ప్రమోషన్ కి 5 సంవత్సరాలు సీనియర్టీ ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నంద్యాల జిల్లా కేంద్రంలోని నూనెపల్లి మార్కెట్ యార్డ్ నుండి కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీ ఫ్లైఓవర్ బ్రిడ్జి మీదుగా ఉదయానంద రెసిడెన్సీ మెడికల్ కాలేజ్ కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు.శాంతి యుతంగా సాగిన ఈ నిరసన కార్యక్రమం ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. జిల్లా కలెక్టర్ భోజనానికి వెళుతున్న సమయంలో మెయిన్ గేట్ వద్ద ఆందోళన కారులు కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చేందుకు ప్రయత్నించిగా పోలీసులు వారిని అడ్డుకున్నారు. కలెక్టర్ కాన్వాయ్ ని అడ్డుకునే ప్రయత్నం చేసిన అంగన్వాడీ లను పోలీసులు వారించారు.దీంతో ఒక్కసారిగా అంగన్వాడీలు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కలెక్టర్ కు మెమోరాండం ఇవ్వకుండా అడ్డుకున్నారని నినాదాలు చేయడంతో త్రీ టౌన్ సీఐ ఫోటోలకు పోజులు చాలులేండి.. వెళ్లిపోండి అని అనడంతో మరింత అగ్రహానికి గురైన అంగన్వాడీ కార్యకర్తలు, ఆయలు సీఐ మాటలను వెనక్కు తీసుకోవాలని, క్షేమపణలు చెప్పాలని డిమాండు చేస్తూ రోడ్డుపై బైటయించారు. మహిళల పట్ల సీఐ అసభ్యకర ప్రవర్తనను ఖండించారు.సీఐ క్షేమపణలు చెప్పాలని పట్టుబాట్టడం తో అక్కడ ప్రాంతం ఉధృక్తంగా మారింది. చివరకు తాలూకా అర్బన్ సీఐ, టూ టౌన్ సీఐ లు జోక్యం చేసులోని ఆందోళన కారులకు నచ్చజెప్పడంతో సద్దుమునిగింది అక్కడే వస్తున్న జేసీ కి వినతి పత్రం సమర్పించారు. అనంతరం అక్కడ జరిగిన ధర్నాలో ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షురాలు షేభారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వి. ఏసు రత్నం, ఏ. నాగరాజు,ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. నిర్మల తదితరులు మాట్లాడుతూ ఎన్నికల ముందు అంగన్వాడీ లకు ఇచ్చిన హామీలను అమలు చేయా లని డిమాండ్ చేశారు. అధికారంలోకి వచ్చాక కూటమి ప్రభుత్వం హామీలను విస్మరించ్చి ందని ఆరోపించారు., వైసీపీ ప్రభుత్వం లో 40 రోజులు సమ్మె చేస్తే ఆ ప్రభుత్వం పట్టించు కోలేదన్నారు. ఆ సమయంలో తెలుగుదేశం నాయకులు టెంట్ల వద్దకు వచ్చి మీ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పిన విషయాన్నీ గుర్తు చేశారు. అప్పటి ప్రతిపక్ష నేత ప్రస్తుత ముఖ్యమంత్రి తాము అధికారంలోకి రాగానే అంగన్వాడీ ల కు వేతనాలు పెంచుతామని, వారి హక్కులు పరిరక్షిస్తామని చెప్పారని అధికారంలోకి వచ్చాక వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. గర్భిణీ దగ్గర నుండి ప్రసవం వరకు, పుట్టిన శిశువు నుండి 5 సంవత్సరాల వరకు వారి ఆరోగ్య పరిస్థితులు, యోగ క్షేమాలు చూస్తున్న అంగన్వాడీ ల గురించి ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం విచారక రమన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వీరి జీతాలు పెరగడం లేదని 11 వేలతోనే జీవనం సాగిస్తున్నా రన్నారు. వెంటనే అంగన్వాడీ లకు కనీస వేతనం 26 వేలకు పెంచి, వారికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలనీ, పి ఎఫ్ ఈ ఎస్ ఐ పి ఎఫ్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమం లో సీఐటీయూ పట్టణ అధ్యక్ష కార్యదర్సులు గౌస్, వెంకట లింగం, సీనియర్ నాయకులు మద్దులు,ఏపీ అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ నాయకులు సునీత, రాజా రమణి, నాగ రాణి, నిర్మలమ్మ,సరస్వతి తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచ శాంతికి భగవద్గీతనే మార్గదర్శి





**-డాక్టర్ దివి హయగ్రీవాచార్యులు.**

**-ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు**

నంద్యాల జులై 10 వార్త సాక్ష్యం

ప్రపంచంలో శాశ్వత శాంతి నెలకొనాలంటే వ్యక్తిలో విలువలు, సమాజంలో ధర్మం, నాయకత్వంలో నిష్కామ సేవాభావం ఉండాలని, ఈ మూడు అంశాలను సమగ్రంగా బోధించిన మహాగ్రంథం భగవద్గీత మాత్రమేనని ప్రముఖ సంస్కృత పండితులు, వ్యాఖ్యాత, ధార్మిక ప్రవచకులు డాక్టర్ దివి హయగ్రీవాచార్యులు అన్నారు. శుక్రవారం నంద్యాల పట్టణం, బాల్కొండ హేలువద్ద వెలసిన మోక్షరామ చంద్రస్వామి దేవస్థానం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ముగిశాయి. మూడు రోజులు, శ్రీమద్రామాయణం, మహాభా రతం, భగవద్గీతలపై చేసిన ధార్మిక ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచారపరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, ప్రముఖ వైద్యులు గెలివి సహదేవుడు, సీతారా మాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు డి.మధు సుధన్ రావు, డి.రాంప్రసాద్, వీరన్న, రామ్మూర్తి, శ్రీనివాసులు, పవన్ కుమార్, శంతన్, మనోజ్, నవనీత్, రామకృష్ణతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



